క్లుప్తంగా

వాహనాల తనిఖీ



ఎల్కతుర్తి: మద్యం సేవించిన వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గోదారి రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని హన్మకొండ-కరీంనగర్ ప్రధాన రహదారిపై బుధవారం ఆయన వాహనాల తనిఖీ చేపట్టి, డ్రంక్‌అండ్‌డ్రైవ్ టెస్టులు చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మైనర్ వ్యక్తులకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. పోలీస్ సిబ్బంది కుమారస్వామి, ఐక్కయ్య, వీరస్వామి, సురేందర్ పాల్గొన్నారు.

అంబులెన్స్ ఏర్పాటు చేయాలి



శాయంపేట : మండల ప్రజలకు అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లోని ప్రజలు, రైతులు, కార్మికులు, గర్భిణులు ఆపద సమయంలో అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పక్క మండలాల నుంచి అంబులెన్స్ వచ్చే వరకు వేచి ఉండాల్సి వస్తుందన్నారు. పలుమార్లు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతికి విన్నవించుకున్నా స్పందన లేదన్నారు. నాయకులు పెంబర్తి భరత్‌చంద్ర, రాజ్‌కుమార్, రంజిత్ రెడ్డి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌కు పూజలు



ఆత్మకూరు: మండల కేంద్రానికి నూతనంగా కేటాయించిన 108 వాహనాన్ని ఎంపీపీ మార్క సుమలత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద పూజలు జరిపించారు. మండల ప్రజలు ఆపద సమయంలో అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైస్‌ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు వరుణ్‌గాంధీ, వంగాల భగవాన్‌రెడ్డి, పాపని రవీందర్, 108 పైలట్‌లు ముత్యాల ప్రకాశ్, బొల్లెపెల్లి గణపతి, ఈఎంటీలు నరేష్, నర్సింగరావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



వెంగల బాలకృష్ణ

కమలాపూర్ : మండలంలోని గూడూరు పద్మశాలి సంఘం గ్రామకమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా లకుం సాంబయ్య, అధ్యక్షుడిగా వెంగళ బాలకృష్ణ, ప్రధానకార్యదర్శిగా మొగిలి, ఉపాధ్యక్షుడిగా బొప్పరాతి నరసింహారాములు, కోశాధికారిగా చేరాల సుధాకర్, కుల పెద్దమనిషిగా పత్తిపాక రమేష్‌లను ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు నూతన కార్యవర్గసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

తహసీల్దార్‌కు సన్మానం



నడికూడ: మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న మహేందర్‌ను బీసీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంతకాలం మండల ప్రజలకు సేవలందించినందుకు గాను తహసీల్దార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేకల సతీష్, రైతు నాయకులు శంకర్‌రావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

తాపీమేస్త్రీల కమిటీ ఎన్నిక



మాట్ల రాజేందర్

కమలాపూర్ : బాపూజీ గృహ నిర్మాణ తాపీ మేస్త్రీ గ్రామశాఖ అధ్యక్షుడిగా మాట్ల రాజేందర్ ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు పుల్ల కొమురయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎన్నికలు నిర్వహించి నూతన గ్రామశాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శిగా పిల్లి తిరుపతి, ఉపాధ్యక్షుడిగా పిల్లి శ్రీనివాస్, కోశాధికారి పుల్ల రాజు, సహాయ కార్యదర్శిగా కొలుగూరి సునీల్‌లను ఎనుకున్నట్లు వెల్లడించారు.

సమన్వయంతో ముందుకెళ్లాలి

- తెగిపోయిన చెరువులను గుర్తించాలి
- గురుకులంలో పురుగుల అన్నం వడ్డించడంపై ఎమ్మెల్యే సీరియస్



పరకాల : సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల: గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఎంపీపీ స్వర్ణలత అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి హాజరయ్యారు. గురుకుల పాఠశాలలో పురుగుల అన్నం వడ్డించారని సభ్యులు ఆయన దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. ఉన్నతాధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజనం వడ్డించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారంలో ఒక రోజు స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడాలని అన్నారు. మండలంలో నాలుగు గ్రామాల చెరువు కట్టలు తెగినట్లు సమాచారం ఉందని, మిగతా గ్రామాల్లో చెరువుల పరిస్థితిని తెలుసుకొని వాటి పునరుద్ధరణ పనులకు ప్రతిపాదనలు పంపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున గ్రామాల్లో పారిశుద్ధ్య పనులకు తాత్కాలిక కార్మికులను నియమించాలని ఎంపీఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సిలువేరు మొగిలి, మార్కెట్‌కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, మాధారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, వైస్‌ఎంపీపీ చింతిరెడ్డి మధుసూధన్‌రెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ అనిత, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వెలవెలబోయిన మండల సభ



ఆత్మకూరు : సభ్యులు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

ఆత్మకూరు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ మార్క సుమలత అధ్యక్షతన ప్రారంభమైన సర్వసభ్య సమావేశం ప్రజాప్రతినిధులు లేకపోవడంతో వెలవెలబోయింది. అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు సైతం సభకు హాజరు కాకపోగా జెడ్పీటీసీ, నలుగురు ఎంపీటీసీలు, ముగ్గురు సర్పంచ్‌లు మాత్రమే హాజరు అయ్యాయి. పెద్దాపూర్ ఎంపీటీసీ కమలాపురం రమేష్ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకితభావంతో పనిచేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ప్రజాప్రతినిధులు సభకు హాజరు కాకపోవడం సరియైనది కాదన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు రంపీస మనోహర్, కంచ రవికుమార్, అర్షం బలరాం, ఎంపీటీసీలు రమేష్, ఇందిర, పీఆర్‌ఏఈ లత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ట్రాన్స్‌కో ఏఈ రవికుమార్, ఈజీఎస్ ఏపీఓ రాజిరెడ్డి, ఏఓ యాదగిరి, హార్టీకల్చర్ అధికారిణి మధులిక, వైద్యాధికారిణి డాక్టర్ స్పందన, ఐబీ ఏఈ జ్యోతిరాణి, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు అంకూస్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పశువుల సంతలో సౌకర్యాలు కల్పించాలి



పశువుల సంతను పరిశీలిస్తున్న నాయకులు

ఐనవోలు: మండల కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే పశువుల సంతలో కనీస సౌకర్యాలు కల్పించాలని జీఎంపీఎస్ మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో పశువుల సంత జరిగే ప్రాంతాన్ని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం(జీఎంపీఎస్) నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నరాజు మాట్లాడుతూ టెండర్ వేయడంతో పశువుల సంత ద్వారా గ్రామపంచాయతీకి సంవత్సరానికి రూ.20 లక్షల ఆదాయం వస్తుందన్నారు. సంతలోకి వచ్చే పశువులకు రాదారి పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారని, పశువుల కొనుగోలు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. పశువులను కట్టేసుకోవడానికి అనువుగా షెడ్ల నిర్మాణంతో పాటు మరుగుదొడ్లు, పార్కింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. గొర్రెల మేకల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు ఉడుత చేరాలు, రాధారపు ఎల్లయ్య, వీరబోయిన ఎల్లయ్య, ఉడుత కొమురయ్యతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీపై పోరాటం చేయాలి

ఎల్కతుర్తి: కార్మిక చట్టాలను హరిస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట భిక్షపతి పిలుపునిచ్చారు. భీమదేవపల్లి మండలం ముల్కనూర్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్మికుల హక్కులకు వ్యతిరేకంగా పరిపాలన చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేఖంగా ఈనెల 9, 10 వ తేదీల్లో దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. గతంలోనే కార్మిక హక్కులను సాధించుకున్నప్పటికీ ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. కార్మిక హక్కులను యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నిర్వహింతలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు మంచాల తిరుపతి, ఆదరి రమేష్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

‘తొలిమెట్టు’ను సద్వినియోగం చేసుకోవాలి



ధర్మసాగర్: మాట్లాడుతున్న డీఈఓ అబ్దుల్‌హై



ఐనవోలు: మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

ధర్మసాగర్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎఫ్‌ఎల్‌ఎన్ తొలిమెట్టు మండల స్థాయి శిక్షణ బుధవారం ప్రారంభమైంది. ఈ శిక్షణలో తెలుగు బోధన పద్ధతుల పాఠ్య ప్రణాళికపై ఆర్పీలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ డీఈఓ డాక్టర్ అబ్దుల్‌హై హాజరై బోధనకు సంబంధించిన సూచనలు చేశారు. కోర్స్ డైరెక్టర్‌గా డాక్టర్ రాంధన్, పరిశీలన అధికారిగా ఉమామహేశ్వర్‌లు వ్యవహరించారు. ఆర్పీలు శ్యాంసుందర్‌రెడ్డి, సదానందం, సీఆర్పీలు పద్మ, రేణుక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు: తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న తొలిమెట్టు శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. తొలిమెట్టు ద్వారా ఉపాధ్యాయులకు మంచి అనుభవం వస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు శిక్షణకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ రమేష్, ఐనవోలు హెచ్‌ఎం శ్రీహర్షుడు, కాంప్లెక్స్ హెచ్‌ఎం మాధవి, రిసోర్స్ పర్సన్ లింగారావు, అశోక్‌వర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

గొర్రెలను పరిశీలించిన తనిఖీ బృందం



శాయంపేట : మండలంలోని తహరాపూర్ గ్రామంలో ప్రభుత్వం నుంచి వచ్చిన గొర్రెలను రాష్ట్ర తనిఖీ బృందం సభ్యులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జేడి భిక్షపతి మాట్లాడుతూ గొర్రె పంపిణీ పథకంలో భాగంగా డీడీలు తీసిన లబ్ధిదారులు ఆందోళన పడొద్దని విడుతల వారిగా అన్ని గ్రామాలకు గొర్రెలు పంపిణీ చేస్తామని అన్నారు. జిల్లా పశువైద్యాధికారి వెంకటనారాయణ, మండల పశువైద్యాధికారి సునీల్ తదితరులు ఉన్నారు.

రూ. 25వేల చొప్పున పరిహారం చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రవి

ఖిలా వరంగల్: వరద ముంపు బాధితులకు రూ.25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషుమియా డిమాండ్ చేశారు. ఈ మేరకు వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు గన్నారపు రమేష్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. లోతట్టు ప్రాంతాల పేదల కాలనీలు నీటిలో మునిగిపోయాయని, దాంతో వారు సర్వం కోల్పోయి వీధిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటనలు చేయడంతోనే సరిపోతుందని, అమలు చేసేది లేదని విమర్శించారు. ఈ సమావేశంలో జీ.బద్రి, రహేళ, యాకోబ్, రమేష్, షబానా, సుధీర్, దేవరాజ్, దాసు, గణేష్, రాజ్, వీరస్వామి, శారద, రజిత ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం చూపాలి

పరకాల: వరదల సమయంలో హడావుడి చేయకుండా ముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని 4వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దేవునూరి రమ్యకృష్ణ కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామికి బుధవారం వినతిపత్రం అందజేశారు. భారీ వర్షాలతో వ్యాపారస్తులు, లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు దేవునూరి మేఘనాథ్, 4వ వార్డు ప్రజలు పాల్గొన్నారు,

బాధితులను పట్టించుకోని ఎమ్మెల్యే

కాశిబుగ్గ: వరదలతో తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు తాము చేయూనిస్తుంటే వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అహంకారంతో బాధితులను పట్టించుకోకపోగా రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆరోపించారు. ఓ సిటీలోని స్వగృహంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్‌తో కలిసి బుధవారం నిర్వహించిన సమావేశంలో ప్రదీప్‌రావు మాట్లాడారు. వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు బీజేపీ నాయకులు మనోధైర్యం కల్పిస్తూ ఆహారం, నిత్యావసర సరుకులు అందజేస్తున్నట్లు వివరించారు. కేంద్రం ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. సమావేశంలో రత్నం సతీష్ షా, బాకం హరిశంకర్, కనుకుంట్ల రంజిత్, మంతెన అమరీష్, మార్టిన్ లూథర్, బండి సుజాత, రేణుక, వెంకటేష్, నైనేష్, నాగరాజు పాల్గొన్నారు.

జీపీ భవనానికి భూమిపూజ



ఐనవోలు: మండలంలోని లింగమోరిగూడెంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి జెడ్పీ వైస్‌చైర్మన్ గజ్జెల శ్రీరాములు సర్పంచ్ బోయినపల్లి శ్రీనివాస్‌రావుతో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫోర్టిఫైడ్ రైస్‌పై అవగాహన అవసరం



తహసీల్దార్‌తో కలిసి కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సుదర్శన్

ఖిలా వరంగల్: సూక్ష్మ పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ తయారీ, పంపిణీ, వినియోగంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్ సూచించారు. ఈమేరకు ఖిలా వరంగల్ మండల కార్యాలయంలో తహసీల్దార్ ఫణికుమార్, సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, తదితరులతో కలిసి ఫోర్టిఫైడ్ రైస్ వినియోగానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోర్టిఫైడ్ రైస్‌ను కేంద్ర ప్రభుత్వం చౌకడిపోల ద్వారా పంపిణీ చేస్తోందని వివరించారు. దీనిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని కోరారు.

వరదలతో ఎల్‌బీ కళాశాలకు నష్టం



వరదకు కొట్టుకుపోయిన కళాశాలలోని రోడ్డు

రామన్నపేట: ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు నగరంలోని ఎల్‌బీ కళాశాల అతలాకుతలమైందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్‌రావు తెలిపారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కళాశాల ప్రహరీని మున్సిపల్ అధికారులు కూల్చేయడంతో కళాశాలలోని క్రీడా మైదానం, టేకు వనం, కబడ్డీ కోర్టు, క్యాంటిన్, ఉమెన్స్ హాస్టల్, భద్రకాళి గుడి గేటు నుంచి కళాశాల మెయిన్ రోడ్డు వరకు అంతర్గత తారు రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయిందని వివరించారు. సుమారు 1.50 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

ఉపాధ్యాయులకు ఐఆర్ ప్రకటించాలి



సభ్యత్వాలు అందజేస్తున్న సంఘం నాయకులు

ధర్మసాగర్: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని పీఆర్‌టీయూ (టీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా మండలంలోని పెద్దపెండ్యాల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, తాటికాయలలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వర్క్ అడ్జెస్ట్‌మెంట్లను నిలుపుదల చేసి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆగస్టు 20 వ తేదీ లోపు పెండింగ్ బిల్లులు ఇప్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆగస్టులో ధర్నాకు వెళ్లేందుకు సిద్ధం కావాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మండల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ 2003 తర్వాత సీపీఎస్ ఉపాధ్యాయులకు ఓపీఎస్ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. పీఈటీ, పండిట్ పోస్టులు అప్‌గ్రేడేషన్, బదిలీలు, ప్రమోషన్లు, 317 జీవో ద్వారా ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే దిశగా పోరాటం చేస్తామన్నారు. సమస్యల పరిష్కారం పీఆర్టీయూతోనే సాధ్యమన్నారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి జాన్ సింగ్, హెచ్‌ఎంలు తారాబాయి, పురుషోత్తం రెడ్డి, పరమేశ్వర్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు ఎల్లమ్మ, మల్లారెడ్డి, బండ రమేష్, కేశవరెడ్డి, సూర్యప్రకాష్, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కవిత, రఫియా భాను, స్వర్ణలత, చంద్రశేఖర్, నరహరి, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్, ప్రేమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

దామెర: గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ రవీందర్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో చేపడుతున్న పారిశుద్ధ్య పనుల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా వీధుల్లో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జీపీ సిబ్బంది నిరవధిక సమ్మెలో ఉన్న కారణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీధుల్లో చెత్తా, చెదారం లేకుండా చూడాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు. దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. ఎంపీఓ నాగరాజు, ఏపీఓ శారద, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న కోతి సాంబరాజు గౌడ్

ధర్మసాగర్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోతి సాంబరాజుగౌడ్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆ సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆగస్టు 3 నుంచి 18 వ తేదీ వరకు జిల్లా, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. పాపన్న చరిత్రను భావితరాలకు తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంకు బండ్‌పై నిర్మించడంతో పాటు ఆయన పోరాట చరిత్రను తెలిసే విధంగా పాఠ్య పుస్తకాల్లో లిఖించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బొనుగాని రాజేష్‌గౌడ్, చంద్రమౌళిగౌడ్, రణదీప్‌గౌడ్, అరవింద్‌గౌడ్, వరుణ్‌గౌడ్, వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

దామెర: తల్లిపాలతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జంగం రాణి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ల్యాదెళ్లలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తల్లిపాలు పట్టించడం వలన పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. డబ్బపాలు పట్టించడం ద్వారా పిల్లలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంటుందన్నారు. పుట్టిన పిల్లలకు ముర్రుపాలు పట్టించాలని, చిన్నవయస్సు నుంచే ఆరోగ్యంగా తయారు చేయాలని అన్నారు. ప్రతీ తల్లి తల్లిపాల ద్వారా పిల్లలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగిఉండాలని సూచించారు. ఐసీడీఎస్ అధికారుల సూచనలు పాటించాలన్నారు. ఏఎన్‌ఎంలు సౌందర్య, భారతి, అంగన్‌వాడీ టీచర్లు పుష్పలీల, శోభారాణి, సంధ్య, రమ, ఆశా కార్యకర్తలు సునంద, వనిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తార్, ఉపాధ్యాయులు అజీద్, రాధిక, తల్లిలు, బాలింతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమంపై సీఎం ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిపక్ష నేతలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే కార్మికుల 50 ఏళ్ల కళ నేరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో స్థానిక బస్టాండ్ ఆవరణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఆర్టీసీ కార్మికులు బుధవారం పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకోలేరన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం అయ్యినందున 43 వేల మంది ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించబడ్డారని అన్నారు. సమ్మెకాలంలో ప్రతిపక్షాలు అనేక ఆరోపణలు, విమర్శలు చేసినా పట్టించుకోకుండా ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సిలువేరు మొగిలి, ఆర్టీసీ కార్మికులు శ్రీనివాస్, బాపురావు, నరేందర్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

భగీరథ పైపులైన్ లీకేజీ



ఇళ్లలోకి వస్తున్న భగీరథ నీరు

శాయంపేట : మండల కేంద్రం నుంచి పత్తిపాక వెళ్లే రహదారిలో గల మిషన్ భగీరథ మెయిన్ పైపులైన్ లీకేజీ అవ్వడంతో నీరు ఎగసిపడింది. సమీపంలోని ఇళ్లలోకి వరద ప్రవహించింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా పైపులు లీకేజీ అవుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. మిషన్ భగీరథ పంపు ఆపరేటర్ తుమ్మ ప్రభాకర్ అధికారులకు తెలుపడంతో నీటి సరఫరాను నిలిపివేశారు. పైపులైన్లు లీకేజీ కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.